# సీతయ్య పట్టుదల

శ్రీ పీసపాటి
సోమశేఖరరావు

ఆ ఇంట్లో వున్నదల్లా రైతు సీతయ్య, రాముడు, రాధ. రాముడు సీతయ్య కొడుకు. రాధ అతని మేనకోడలు. వీరిద్దరినీ చూస్తూ, సీతయ్య ఎన్నో పగటి కలలు కంటూండేవాడు. రాధను చూసి తన కోడలే అని మురిసి పోయేవాడు. తన కొడుకు రాధను చేసు కుంటే ఒక అదృష్టంగా ఊహించుకొనేవాడు సీతయ్య. రాధ మాత్రం సీతయ్య ఇష్టమే తనకు ఇష్టంగా మెలిగేది. రాధకు రాముడంటే చాలా ఇష్టం కూడా, కాని రాముడు మాత్రం రాధను గురించి ఎప్పుడూ పట్టించుకొనేవాడు కాదు. ఎప్పుడూ తన కళ్ళముందర మసిలే రాధను ఒక సోదరిగా మాత్రమే భావించాడు.

ఒకరోజు సీతయ్య కొడుకును పిలిచి, "నాయనా... నాకు వివాహం చాలా వయస్సు మీరినతరువాత అయింది. జరగవలసిన సమయంలో జరిగితేనే ఏ పనికైనా అందం! నేను జీవించే ఈ కొద్ది కాలంలోను మనుమణ్ణి ఆడిస్తూ, చిలుక పలుకులు పలుకుతూంటే చూస్తూ హాయిగా ఆనందంగా తనువు చాలించడంకన్న నాకు భాగ్యం ఏముంది? నీ భార్యగా ఒక అదృష్టవంతురాల్ని నా దృష్టిలో పెట్టుకున్నాను. నాయనా, రాధను చూడు! అందానికా ఎవరికీ తీసిపోదు. యౌవనప్రాయంలో వున్న రాధను నిన్ను ఒకచోట చూస్తూంటే నా దృష్టిలో మీరు భార్యాభర్తలుగానే అగుపిస్తారు. అదేకాకుండా ఆమె నా చెల్లెలు కూతురేగా! ఈమె తండ్రి నేను ఒక సారి మాట మాట అనుకోవడంలో అది పట్టింపులోకి దిగడంవల్ల ఆయన కోపంగా ఇంటిని విడిచిపెట్టి వెళ్ళిపోయాడు. ఎక్కడికి వెళ్ళిపోయాడో, ఏమయి పోయాడో ఎవరికీ చాలా కాలంవరకు తెలియలేదు. పరాయి దేశాలకు పోయినట్లు, అక్కడే చనిపోయినట్లు కూడా వినికిడవల్ల ఆ తరువాత తెలిసింది... ఆయన మీద నాకున్న అభిమానమే రాధను, నీతో పాటే సమానంగా పెంచటానికి కారణం అయింది... నిన్ను బాగా అర్థం చేసుకున్న రాధనే భార్యగా చేసుకుని సుఖపడు.... చాలకాలంనుంచి కలలు కంటూన్న నా ఆశా కోరికను చెబుదామనే నిన్ను పిలిచాను."

తండ్రి చెప్పినదంతా విని రాముడు తన అభిప్రాయాన్ని సూటిగా ముక్కల్లో తేల్చేశాడు. "నేను రాధను చేసుకోలేను... నా జీవితంలో రాధ నా భార్య కాలేదు."



పిల్లవాణ్ణి రాధ చేతుల్లోకి అందించింది

ఈ మొండి సమాధానానికి సీతయ్య చాల బాధ పడ్డాడు. అభిమానం దెబ్బతింది. పట్టుదల కూడా ఎక్కువయింది. "రామూ! తండ్రికి కొడుకు ఎదురు సమాధానం చెప్పటమా! నా చిన్నతనంలో ఎప్పుడయినా సమాధానం చెప్పి ఎరుగుదుమా? తండ్రి మాట ఒక శాసనంతోనే లెక్క! ఈ హక్కును తండ్రిగా ప్రయోగించే సమయం నాకు వచ్చింది. బాగా ఆలోచించు... ఒకనెల గడువు ఇస్తున్నా! అలా కాదంటావా! నీ దారి నీది... నా దారి నాది... జీవితంలో ఇంక నా ముఖం చూడ నక్కరలేదు."

రాముడు నిబ్బరంగా తనకు తోచిన సమాధానాన్ని చెప్పేశాడు. క్షమ కోరుకుంటూ అక్కడనుంచి వెళ్ళి పోయాడు. దీని కంతటికీ కారణమయిన రాధ తనకు ఎక్కడలేని అయిష్టతా కలిగింది. ఆమెను వీలు చిక్కినప్పుడల్లా మాటి పోటి మాటలతో బాధ పెట్టేవాడు. అన్నిటినీ రాధ ఓపికతో సహించేది. ఒక నెలలోపులోనే రాముడు తన తండ్రి ఇంటిని

(మిగతా ౬౪ వ పేజీలో)

# కామందుల వారి కపాలం

(29 వ పేజీ తరువాయి)

"గిజిగా! ఎంత పొరపాటు చేశాను. ఇదే చేతులతో పౌరోహితునికి మా నాన్నగారి ఉత్తర క్రియలనాడు ఒక జత చక్కని జోళ్ళు దానం చేశాను. పట్టు కుచ్చుల గొడుగును బహూకరించాను. అలాంటి చేతులతోనే హితుడవై సేవకుడవై గ్రామాన్ని సర్వకాల సర్వావస్థల్లోనూ రక్షిస్తున్న నీకు దానం చేయలేదు గదా! నీ కష్టార్జితమైన చెప్పులు వేసుకొన్నందుకు కఠినంగా శిక్షించాను. ఎంత పాపిని! అసలు నేను చచ్చానని ముందు నా చుట్టాలకు చెప్పింది కూడా నీవే! నన్ను చివరి క్షణం వరకూ కంటికి రెప్పలా కాచింది కూడా నీవే! నీ పట్ల నే నెంత అపచారం చేశాను! నన్ను మన్నించవూ? నీ చేతులు పట్టుకుంటున్నాను గిజిగా!"

కామందులవారి కపాలం కన్నీరు కార్చింది. గిజిగాడు దిగ్భ్రమతో పరిసరాలను చూచాడు. దీపం కొండెక్కుతూ వెళ్ళింది. నిలుచుండిన గుంటనక్కలు విగురులాడుతూ వెళ్ళిపోయినై. కళ్ళు మిరుమిట్లు గొలుపుతుండే వజ్రపు ఉంగరంలో కన్పించే వలయం అతి చిన్నదిగా రూపొందుతోంది. ఆ ఉంగరంలోని వజ్రం మొక్కటే నక్షత్రంలా ప్రకాశిస్తోంది. చివరి కది కన్పించలేదు. ఒక్కసారి గాఢాంధకారం కమ్ముకొన్నది. ఏమిటీ వింత మంటలు? గుంటికి అనుకొన్న గిజిగాడు మెల్లగా లేవబోయాడు. ధణ ధణ మంటూ శబ్దం వినిపించింది.

"గిజిగా! ఒరేయ్! దున్నపోతా!" కామందులవారి గొంతే వినబడుతోంది.

గిజిగాడు కళ్ళను నులుముకొంటూ పైకి లేచాడు.. ఎవరో తనని కొట్టుకున్నది. "అది ఉట్టి! ఆ పట్టి పగిలిందే! పెద్దన్నం చిందిపోయింది రో!" అంటూ పైకి లేచింది చంద్రి.

"ఏరా! కోడి కూసిందే సంతపేటకు బండి రా మామిడి మొలకలు తోలుకు రావాలంటే ఎర్రు పొద్దెక్కిననా పడుకున్నావేం! పక్క మీద దొర్లు విరగదన్నుతా ఓయ్ తలుపు గడియ!" అంటూ విన్పలు కక్కాడు కామందు.

గిజిగాడు వణుకుతూ గడియ తీశాడు. చేతిలో పలుగుతో, ఉబ్బెత్తుగా ఎదిగిన కుచ్చు మీసలతో ఎర్రగా మండుతున్న కళ్ళతో కామందుల వారి ముఖం భయంకరంగా కన్పించింది. అదిరే గుండెలతో బెదురుతున్న చూపులతో గిజిగాడు అన్నాడు "నువ్వింకా బ్రతికే ఉన్నావా దేవరా?" ఆ పలుకులు తనకే విన్పించలేదు. విన్నవాటాని కవి వాలుక నుండి జారక లేదు. అతని వదనాల నుండి ఒలికిపని. ★

# ★ సీతయ్య పట్టుదల ★

(30 వ పేజీ తరువాయి)

వదలిపెట్టి, ఒక పొలంలో పనివాడుగా కుదిరాడు. తనతో పాటే పనిచేసే ఒక రైతు కూతుర్ని పెళ్ళిచేసుకున్నాడు. అదే స్వర్గం... అదే పరమానందం... రాముడి జీవితానికి

## 2

ఎదురుగుండావున్న రాధను పిలిచి సీతయ్య, "అమ్మా రాధా! నువ్వే నాకు అందరికంటె ఎక్కువ అభిమానస్తురాలువు. నేను చెప్పేది నువ్వు విని తీరాలి. నా కొడుకయిన ఆ రామునితో కానీ, వాడు భార్య అనుకొనే వెంకటమ్మతోకాని మాట్లాడావంటే ఈ ఇంట్లో నీకు ఒక్క నిముషమైనా స్థలం వుండదు. ఇది బాగా జ్ఞాపకం పెట్టుకో!" సీతయ్య మాటలను శ్రద్ధగా విన్న రాధ అత నన్నదానికల్లా తౌ సనితలనూపింది "ఇది ఈవిధంగా జరగటానికి వీల్లేదు. మామయ్య మనస్సు తప్పకుండా కొద్ది కాలంలో మారిపోతుంది." అని రాధ ఏవేవో వూహించింది.

ఎన్నో రోజులు దొర్లిపోయాయి! రాముడు భార్య వెంకటమ్మ కొడుకును కన్నది. అది మొదలు రాముడు అనేక కష్టాలను ఎదుర్కోవలసి వచ్చింది. ప్రతి రోజూ పొలం వెళ్ళాలంటే తండ్రి గుమ్మం మీదుగానే వెళ్ళాలి. ఇంటిని చూసి నప్పుడల్లా గుండెలు పగిలి పోయేటట్లు బాధపడుతూ, కుళ్ళికుళ్ళి ఏడ్చేవాడు. పట్టుదల మనిషి సీతయ్య పట్టిన పట్టుతో తన కొడుకు వైపు చూడనయినా చూసేవాడు కాదు.

కాని మెత్తని హృదయంగల రాధ, తనతోటి రాముడు కష్టాలు పడుతూంటే, చూడ్లేక సీతయ్యకు తెలియకుండా తను దాచి వుంచిన డబ్బును దొంగతనంగా వెంకటమ్మకు పంపిస్తూండేది. ఈ డబ్బు ఎవరిస్తూన్నది కూడా రామునికి ఏనాడూ తెలియనివ్వలేదు.

రోజులన్నీ ఓలా వుండవు. ఉన్నా ఉండనివ్వదు కర్మ. హఠాత్తుగా రామునికి ప్రమాదమైన జబ్బుచేసి కొద్ది రోజుల్లోనే చనిపోయాడు. రాముడు చనిపోయిన వార్త విన్న రాధ తను తన మామయ్యకు చేసిన వాగ్దానం కూడా లెక్కచెయ్యక వెంకటమ్మను పరామర్శించడానికి ఆమె యింటికి వెళ్ళింది. తన పసిపాపనికి దిక్కెవరా అని విలపిస్తూన్న వెంకటమ్మ, రాధను చూసి వెక్కి వెక్కి ఏడ్చేసింది. వెంకటమ్మ పరిస్థితికి రాధకూడా చెప్పలేని బాధపడింది. "ఇంతవరకు మామయ్య మాట విని చెడిపోయి చాలా పాపం చేశాను. నా మూలంగానే కదా నీ కీ అవస్థ వచ్చిపడింది. నిన్ను నేను ఏవిధంగానూ కష్ట పెట్టాలని ఇక్కడకు రాలేదు. ఏ విధంగా నయినా నీకు సహాయ పడాలనే నా అభిప్రాయం. నీకు తెలుసును కదా! ఈ అయిదు సంవత్సరాలనుంచి బొత్తిగా పంటలు పండలేదని! ఈ సంవత్సరం చాలా బాగా పండాయి! అందువల్ల మామయ్య చాలా ఆనందంగా వున్నాడు. ఈ పిల్లవాణ్ణి నా చేతికియ్యి... ఈ పాపణ్ని తీసుకునిపోయి మామయ్య సంతోషంగా వున్న సమయంలో, అతని కళ్ళ ముందర పడేటట్లు చేస్తాను. ఆ ఆనంద సమయంలో మామయ్య భగవంతుని దయ వుంటే ఈ ముద్దుల పాపణ్ణి తన చేతుల్లోకి తీసుకుని పెంచవచ్చు." వెంకటమ్మ రాధ మాటలను విని రాధ హృదయాన్ని పూర్తిగా అర్థం చేసుకోగలిగింది. తన కొడుకు క్షేమం కోసమని పిల్లవాణ్ణి రాధ చేతుల్లోకి అందించింది....

## 3

కోసిన పంట కొట్టడానికి సిద్ధం చేయబడివుంది. రాధ ఒక ఎత్తయిన దిబ్బమీద సీతయ్యకోసం ఎదురు చూస్తూ కూర్చుంది. పండిన పంటను చూసి మురిసి పోతూ పనిలో నిమగ్నమై పోయిన సీతయ్య రాధను గుర్తించలేకపోయాడు. ఆ దారిని పోయే రైతులు రాధను, రాధ ఒడిలో హాయిగా ఆడుకొంటున్న పిల్లవాణ్ణి చూశారు. కాని సీతయ్యతో చెప్పే సాహసం ఎవరికి వుందని? నిజమైన పరిస్థితులను వూహించిన రాధ ఆ పాపణ్ణి సీతయ్య ఎదురుగా తీసుకుపోవటానికి సాహసించ లేకపోయింది. అస్తమయభానుడు సెలవు తీసుకొంటున్నాడు అప్పటికే! పక్షులు గూళ్ళు చేరుకుంటున్నాయి. కాని సీతయ్య రానేలేదు.... ఎదురు చూసి ఎదురుచూసి రాధ తన ఒడిలో హాయిగా నిద్ర పోయిన పాపడితో చీకటి పడిన తరువాత ఇల్లు చేరుకుంది.

మరునాటి రోజు ఉదయం రాధ పిల్లవాణ్ణి ఎత్తుకుని సీతయ్య వచ్చేదారిలో ఆ దిబ్బ మీదనే కూర్చుంది. ఆ ప్రక్కనే వున్న గడ్డి పూవులు, అందమైన ఆకులతో ఒక దండ కట్టి పాపడి తలకు కట్టింది. ఆ గడ్డి పూవులతోనే ఆ పాపడు ఎంతో అందంగా కనిపించాడు. తనివితీరా ముద్దు పెట్టుకుంది. అదే సమయంలో పొలంలోకి పోతూన్న సీతయ్య రాధను చూసి తన మనుష్యుల్ని పొలంలోకి పొమ్మని, రాధను సమీపించాడు. సీతయ్యను చూసిన రాధ గుండెలో రైళ్ళు పరుగెత్తాయి.

"రాధా... నిన్నంతా ఎక్కడ వున్నావు? ఇక్కడ ఏం చేస్తున్నావు? ఈ అబ్బాయి ఎవరు?"

రాధ మెల్లగా సీతయ్యకు సమాధానం చెప్పింది. "ఈ దిక్కులేని పిల్లవాడు రాముడికొడుకు."

రాధ సమాధానంతో సీతయ్య వెళ్ళిపోతూ "నీకో చెప్పలేదూ...అక్కడకు వెళ్ళవద్దని?"

"మామయ్యా...నీ ఇష్టంవచ్చిన శిక్ష నాకు విధించు. నే భరిస్తా... కాని ఈ దిక్కులేని పసికందుకు మాత్రం నీ యింటో కాస్త స్థలం ఇయ్యి"... రాధ నేలకేసి చూస్తూ వుండిపోయింది.

"నాకుతెలుసు ఇదంతా నీ ఎత్తు, వాడిపెళ్ళాం ఎత్తులని...నీ మామయ్య మాటతప్పేవాడనుకున్నావా? నీకు తెలియదూ? నా మాటంటే ఒక శాసనమని... అయినప్పటికీ దాన్ని జవదాటావు:... బాగుంది... పిల్లవాణ్ణి నేను తీసుకుంటాను... కాని నీ జీవితంలో ఇంక నా ముఖంమాత్రం చూడకు!"

సీతయ్య పిల్లవాణ్ణి తీసుకుని అక్కడనుంచి వెళ్ళిపోయాడు... వెక్కి వెక్కి ఏడుస్తూన్న పిల్లవాడి యేడుపు రాధకు వినిపిస్తూ... అంతకంతకు దూరం అయి... గాలిలో కలిసిపోయింది... ఆ పసి పాపడికి కట్టిన గజ్జెపూలు తన కాళ్ళముందరనే పడివున్నాయి... రాధ అక్కడే ఒక ప్రతిమలా వుండిపోయింది... తను ఆ యింటికి వచ్చిన దగ్గరినుంచి జరిగిన సంగతులన్నీ ఒక్కొక్కటిగా గుర్తుకురాసాగాయి... ఎవ్వరికీ వినపడకుండా కుళ్ళి కుళ్ళి ఏడ్చింది... సాయంత్రమయింది... పక్షులు గూళ్ళకు చేరుకుంటున్నాయి... కాస్సేపటికి చీకటికూడా పడింది.

## 4

ఇంటి గుమ్మంలోనే నిలబడివుంది రాధ! నుంచుని వున్న రాధను వెంకటమ్మ చూసింది... ఒంటరిగా తిరిగివచ్చిన రాధను చూసి సంతోషంతో చిన్నపిల్లలా ఎగిరిపోయింది. కష్టసమయంలో తనకు సహాయపడిన రాధను ఎన్నోవిధాల మెచ్చుకుంది.

"మామయ్య పిల్లవాణ్ణి తీసుకున్నాడు... తీసుకోవడమే కాదు... ఎత్తుకుని ముద్దుపెట్టుకున్నాడు కూడా! కాని...తన ముఖం తిరిగి కలలోకూడా చూడవద్దని మామయ్య శాసించాడు."

రాధ చేసిన సహాయానికి పొందిన ప్రతిఫలానికి వెంకటమ్మ మనస్సు చివుక్కుమంది. సీతయ్య పట్టుదలకు ఆమెకు చాలా కోపం వచ్చింది కూడా. రాధను కౌగలించుకొని "మా దురదృష్టానికి మీ మామనుంచి దూరమవటం ... వే విధంగానూ ఇష్టం లేదు కష్టాల్ని నువ్వు భరించటానికి వీల్లేదు— పిల్లవాడు ఒకవిధంగా సీతయ్య చేతులలో పెరగటంకూడా ప్రమాదమే... తాత కలినత్వం, మనుమడికి రాకపోతుందా... నన్ను పూర్తిగా మర్చిపోయినా మరిచిపోవచ్చు... అయినా ఒకపని చేద్దామా?" అంది వెంకటమ్మ లోతుతెలియని అగాధపుటంచులలోనుంచి!

"ఏమి టది"

"మనిద్దరం కలిసి మీ మామయ్యవద్దకు వెళ్దాం. నా పిల్లవాణ్ణి నేను తీసేసుకుని... నీకు తిరిగి ఆ ఇంటిలో స్థలం ఇమ్మని నేను ఆయనను బతిమాలి ఒప్పిస్తా! నేం చెప్పింది కాదంటాడా... మనం హాయిగా ఈ యింటికి తిరిగివచ్చి...మన పాపను ఆట పాటలతో కాలక్షేపం చేస్తూ, హాయిగా వుందాము... ఏం సరేనా?"

చెప్పలేని ఆనందంతో రాధ వెంకటమ్మను కౌగలించుకుంది. ఇద్దరూ కలిసి సీతయ్య ఇంటికి బయలుదేరారు.

## 5

సీతయ్య ఇంటివాకిలి కొద్దిగా తెరిచివుంది. రాధ, వెంకటమ్మలు ఆత్రంగా లోపలకు తొంగిచూసి, హృదయాల్ని తేలికపరచుకున్నారు... ఆ పసిపాపడు తాత ఒడిలో ఆడుకుంటున్నాడు... అర్థం తెలియని మూగ భాషతో చిరునవ్వు లొలకబోస్తూన్న పాపణ్ణి ఒక్క నిముషం కూడా సీతయ్య వదలటంలేదని వాళ్ళర్థం చేసుకోగలిగారు. సీతయ్య మెడలో వున్న బంగారు గొలుసు కోసం ఆ పాపడు చేసే ప్రయత్నాలన్నీ వ్యర్థం అయిపోతున్నాయి.

పరిస్థితుల్ని బాగా అర్థంచేసుకున్న రాధ, వెంకటమ్మలు లోపలకు ప్రవేశించారు. ఆ చిన్నారిపాపడు వెంకటమ్మను ఇట్టే పసిగట్టి, తాత ఒడిలోనుంచి పోవాలని గుక్కపట్టేశాడు... కర్తవ్యాన్ని మరిచిపోయిన సీతయ్య వాళ్ళకేసి చూస్తూ వుండిపోయాడు.

"మిమ్మల్ని 'మామయ్యా' అని ఒక్కసారి పిలవనివ్వండి... నా కోసమని గాని, రాముకోసమనిగాని, ఆఖరుకు నా పిల్లవానికోసమనిగాని మిమ్మల్ని ప్రార్థించడానికి రాలేదు... రాధ కోసం

రాధకు తిరిగి మీవద్ద స్థానాన్ని

రాధకు ఎంతో ప్రేమ ...

మీమాట వినలేదని ఎంతో బాధపడి కుళ్ళుతుం వాడు... తనుపడిన కష్టాలన్నీ మీకు తెలియకూడదని భగవంతుణ్ణి ఎన్నోవిధాల ప్రార్థించేవాడు..." అంటూ రుగ్ధ కంఠంతో, ఆర్ద్రతగా వ్యక్తపరచింది వెంకటమ్మ!

సీతయ్య మనస్సులో ఏదో తెలియని బాధపడడం ప్రారంభించాడు... వెంకటమ్మ చెప్పింది అతి శ్రద్ధగా వింటున్నాడు.

"కష్టం అనేది నా జీవితంలో ఎప్పుడూ వుండేదే... అంతమాత్రంచేత నా పాపణ్ణి నేను పోషించుకోలేకపోను ఆ భగవంతుడే దిక్కు... మాతృహృదయం అవటంవల్ల పిల్లవాడు కష్టపడి పోతాడేమో నని మీవద్ద పెరగటానికి ఒప్పుకున్నాను... ఇప్పుడు తెలుసుకున్నాను... మీవద్ద పెరిగే పిల్లలకు మిగిలేది రాతిహృదయమేనని!"

సీతయ్య కళ్ళ వెంబడి కన్నీరు ఏకధారగా ప్రవహిస్తూంది... అంతా నిశ్శబ్దంగా వుంది... రాధ, వెంకటమ్మలు సమాధానంకోసం ఆత్రంగా ఎదురుచూస్తున్నారు.

సీతయ్య చిన్నపిల్లవాడిలా వెక్కి వెక్కి ఏడవటం ప్రారంభించాడు "నాదే తప్పు... తప్పంతా నాదే... నా రాముణ్ణి నేనే చంపేశాను... చేతులారా వాణ్ణి మృత్యుదేవతకు బలిచేశాను... కాని వాణ్ణి ఎంతో ప్రేమించాను... తండ్రిగా మిగిలింది అదొక్కటే. రండమ్మా... నాదగ్గరకు రండి... అలా ఆశ్చర్యపోయి చూస్తారేం?... ఒక్కసారి రండి...రా అమ్మా రాధా!

వారు జీవితంలో ఊహించని సంఘటన... ఒక్కసారి వాళ్ళిద్దరూ వెక్కివెక్కి ఏడ్చేశారు... సీతయ్య రాతి హృదయం కరిగిపోయింది... అతని హృదయం కరుణతో నిండిపోయింది... అతి వాత్సల్యంతో వాళ్ళిద్దరి తలా నిమిరాడు...తన చిన్నారి మనుమణ్ణి ఒడిలోకి తీసుకుని...రాముణ్ణి తలపోసుకుంటూ ఆ తండ్రి హృదయం చాలా బాధపడిపోయింది... సీతయ్య... ఏదోలోకంలో విహరించ సాగాడు– ఆ సమయంలో!

